బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- పార్టీలో చేరిన యువకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ: పార్టీలో చేరిన యువకులతో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, చందుర్తి: చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు

వేములవాడ, నవంబర్ 6: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి యువకులు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. సోమవారం మేడిపల్లి మండలం కాసారం గ్రామానికి చెందిన 60మంది యువకులు చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండవా కప్పి ఆహ్వానించారు. అలాగే భీమారం మండలం రంగాపూర్ అంబేద్కర్ మాల యువజన సంఘ సభ్యులు పార్టీలో చేరి లక్ష్మీనరసింహారావు వరకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, కుల పెద్ద బూర్గుల ప్రసాద్, మేడిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పర లింగారెడ్డి, మాజీ సర్పంచ్ జలంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాయిరావు, నాయకులు చిట్యాల నరేశ్, సాయి, చీటి వెంకటేశ్వరరావు యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, నవంబర్ 6: ఆశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లు పరశురాములు, నాయకులు బొల్లు గంగరాజు, రవి, మహేందర్ రాజు సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. యువ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్మాస్ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది యువకులు చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, గ్రామాధ్యక్షుడు బొజ్జ దేవరాజు, బొజ్జ తిరుపతి ఉన్నారు.

యువ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు

చందుర్తి: ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న యువ నేతలు, రుద్రంగి: యువగర్జన ఆత్మీయ సభకు తరలిన ఎంపీపీ, జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి, నవంబర్ 6: వేములవాడలో సోమవారం జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని యువత తరలి వెళ్లింది. యువత ద్విచక్ర వాహనాలు, కార్లలో భారీ సంఖ్యలో తరలివెళ్లగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 1000 వాహనాల్లో యువత తరలి వెళ్లారు. ఇక్కడ మండల యువజన విభాగం అధ్యక్షుడు భూక్యా గబ్బర్ సింగ్, నాయకులు జువ్వాడి అనిల్‌రావు, సంటి బాబూరావు, పుల్కం రవి, నక్క లక్ష్మణ్, బొప్ప వెంకన్న, బద్దం బాపురెడ్డి, గోలి రామిరెడ్డి, నక్క దేవరాజం, బుర్ర దేవరాజం, సంటి దేవయ్య, నక్క మల్లేశం, కట్కూరి ఏలియా, వట్టిమల్ల రవి, నేతి కుంట అనిల్, ఎండీ నయీమ్, చిలుక రమేశ్, బొడ్డు ప్రకాశ్, పెంట తిరుపతి, యువ నాయకులు తదితరులు ఉన్నారు.

రుద్రంగి మండలం నుంచి..

రుద్రంగి, నవంబర్ 6: వేములవాడ పట్టణంలో నిర్వహించిన యువగర్జన ఆత్మీయ సభకు బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం బైక్‌లపై భారీగా తరలి వెళ్లారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసీరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు, నర్సింగ్, ఉప్పులూటి గణేశ్, దాసరి గంగారాజం, ప్రశాంత్, బోయిని చంద్రయ్య, మంచె రమేశ్, మహేందర్, పెద్దులు, కుమార్, గంగాధర్, గంగారెడ్డి, మల్లేశం, నరేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కొలనూర్ నుంచి తరలివెళ్తున్న యువకులు

యువోత్సాహం

కోనరావుపేట, నవంబర్ 6: వేములవాడ పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనానికి యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల యువకులు భారీ ఎత్తున తరలివెళ్లారు. వెయ్యి మందికి పైగా యువకులు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల్లో ర్యాలీగా తరలివెళ్లగా జీవన్‌గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై చల్మెడ నినాదాలతో హోరెత్తించారు. ఇక్కడ నుంచి తరలివెళ్లిన వారిలో సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగసాని రమణారెడ్డి, యువకులు కాసర్ల రాజు, చందు, వేణు, శివతేజరావు, పవన్‌గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

మేడిపల్లిలో నేత్ర వైద్యశిబిరం

మేడిపల్లి, నవంబర్ 6 : మండల కేంద్రంలో సోమవారం లయన్స్ క్లబ్ కోరుట్ల, కోటి నవదుర్గ కోరుట్ల ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్ సహకారంతో నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 35 మందికి ఆపరేషన్ అవసరం కాగా రేకుర్తి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. క్లబ్ కార్యదర్శులు కుందారపు మహేందర్, ప్రేమలత, కోశాధికారులు కొండ బత్తిని కృష్ణ, రాధిక, నాయకులు గుంటుక చంద్రప్రకాశ్, వడ్డెపల్లి శ్రీనివాస్, అల్లాడి శోభ, సభ్యులు ప్రవీణ్, కిశోర్, ఉషాకిరణ్, ప్రవీణ్‌కుమార్, రఘు, రాజు, ధనంజయ్, శ్రీనివాస్, సుగుణాకర్, శ్రీలత, హిమబిందు, గాయత్రి, జితేందర్, నాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ రూరల్, నవంబర్ 6 : వేములవాడ రూరల్ మండలం వట్టెంల, నూకలమర్రి, ఎదురుగట్ల, ఫాజుల్‌నగర్, మర్రిపల్లి, లింగంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతో పాటు నార్మల్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించామన్నారు. అక్కడి వసతులతో పాటు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వసతులు, సౌకర్యాలపై అధికారులకు ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు, అధికారులు సహకరించాలని కోరారు. ఇక్కడ వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, రూరల్ సీఐ కృష్ణకుమార్, ఎస్ఐ మారుతి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉద్యమ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

- మాజీ మావోయిస్టు, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి

కోనరావుపేట, నవంబర్ 6: తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథం వైపు దూసుకెళ్లడానికి ఉద్యమ పార్టీ బీఆర్ఎస్సే కారణమని మాజీ మావోయిస్టు నేత, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి పేర్కొన్నారు. సోమవారం శివంగాళ్లపల్లి గ్రామంలో తొలిసారిగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. నాడు ఆంధ్ర పాలకులు రాష్ట్రాన్ని చిన్నభిన్నం చేస్తే, నేడు సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చేందుకు విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. అలనాటి పరిస్థితులు ఎంత దుర్భరంగా ఉండేవో గుర్తుచేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ప్రతి గడపకూ చేరుస్తూ భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీకే మద్దతునిస్తున్నట్లు స్పష్టం చేశారు. 19 ఏండ్ల పాటు మావోయిస్టు పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన తాను ఉద్యమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ బీఆర్ఎస్ గెలుపునకు తనవంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. సమావేశంలో నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

రాజన్నకు పోటెత్తిన భక్తజనం

ఆలయంలో క్యూలో వేచియున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 6 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడెమొక్కులు తీర్చుకున్నారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, తామెత్తు బెల్లాన్ని పంచిపెట్టారు. గర్భగుడిలో అభిషేక, అన్న, ఆకు పూజలు నిర్వహించుకున్నారు. కుంకుమపూజలు, గండదీపం మొక్కులు, చండీహోమాలు, సత్యనారాయణవ్రతాలు, కల్యాణాల మొక్కులు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ఆర్జితసేవల ద్వారా రాజన్నకు రూ.14 లక్షల ఆదాయం సమకూరిందని, రాజన్నను 20 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు వెల్లడించారు.

రాజన్నను దర్శించుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని కరీంనగర్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు శివశంకర్ దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, వేములవాడ తహసీల్దార్ మహేశ్ కుమార్, ఆర్ఐ సతీశ్‌కుమార్ ఉన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

తెలంగాణ చౌక్, నవంబర్ 6: విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నతమైన లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హెచ్ఎం భాగ్యరేఖ సూచించారు. ఆదివారం కరీంనగర్‌లో సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపి ఉచితంగా ఇంటర్‌లో సీటు సాధించిన విద్యార్థులను సోమవారం అభినందించారు. ఈ పోటీలో ఉమ్మడి జిల్లా నుంచి 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దువ్వాల లాస్య, బడుగు వైష్ణవి ప్రతిభ చూపి కార్పొరేట్ కళాశాలలో హాస్టల్ సదుపాయంతో కూడిన విద్యను రెండు సంవత్సరాలు ఉచితంగా పొందారు. దీంతో ఆ విద్యార్థులకు మెమెంటో అందజేసి బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, రాజశేఖర్, భారతి, కీర్తి, సలావుద్దీన్, వెంకన్న ఉన్నారు.